# ప్రజాజ్యోతి

## వరంగల్

ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ

ఆదివారం 06-07-2025 పేజీలు : 6


**వరంగల్, జులై 5 :**

ఉపాధి హామీ పథకాన్ని మరింత పారదర్శకంగా అమలు చేసేందుకు ప్రభుత్వం సన్నాహా లు చేస్తోంది. సాంకేతికతను జోడించి ఎలాంటి అక్రమాలకు తావులేకుండా చర్యలు తీసుకుంటోంది. ఈ పథకం కింద జరుగుతోన్న పనుల న్నీ కూడా ప్రజలకు అందుబాటులో ఉండేలా తగిన ఏర్పాట్లు చేస్తోంది. ఉపాధి కింద చేప ట్టే పనుల్లో ఎలాంటి అవకతవలకు చోటులేకుండా ప్రత్యేకంగా యాప్ ను రూపొందించింది. ఇకనుంచి ఈ పథకం కింద శాటిలైట్ ఆధారంగా పనులను గుర్తించనున్నారు. దీని ఆధారంగా పనుల మంజూరుతోపా టు కూలీల వివరాలు, ఇందుకు అయిన ఖర్చు కు సంబంధించిన వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిబంధనలు ఎప్పటికప్పటికీ మారుతున్నా, అవకతవకలు జరుగుతూనే ఉన్నాయన్న ఆరోపణలున్నాయి. అక్రమాలను నివారించేందు కు పనుల వివరాలను యాప్‌లో నిక్షిప్తం చేసేలా ప్రభుత్వం చర్యలు చేట్టింది. రాష్ట్రవ్యాప్తంగా బ్యాచ్‌లుగా విభజించి సాంకేతిక సిబ్బందికి వారం రోజులపాటు శిక్షణ ఇస్తున్నారు. 'భువన్' యాప్ వివిధ రకాల పనుల వివరాలు నమోదు చేస్తుండగా, అదే యాప్ లో నూతనంగా 'యుక్తధార'లో పనుల వివరాలు నమోదు చేయాల్సి ఉంటుంది.



# 'ఉపాధి'కి యుక్తధార

- అవకతవకలు లేకుండా ప్రత్యేకంగా యాప్ రూపకల్పన - ఇకనుంచి యుక్తధార యాప్‌లోనే పనులు మంజూరు

- కూలీల వివరాలు, ఖర్చులు ఆన్‌లైన్‌లో నమోదు - పైలట్ ప్రాజెక్టుగా మండలానికో గ్రామం



## హాస్పిటల్ సిబ్బందిపై కలెక్టర్ సీరియస్

హాస్పిటల్ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి

6 లో..

## పన్నుల వసూళ్లలో వేగం పెంచాలి

4 లో..

- మేయర్ గుండు సుధారాణి

- వచ్చే ఆగస్టు 15 నాటికి 50 శాతం సేకరణ లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా సమష్టిగా కృషి చేయాలి

- లక్ష్యాలు చేరని సిబ్బందిపై చర్యలు

- కమిషనర్ చాహాత్ బాజ్ పాయ్ తో కలసి సర్కిళ్ల వారిగా  పన్నుల వసూళ్ల పురోగతిని అధికారులతో సమీక్షించిన మేయర్



## మిత్రుని కుటుంబానికి ఆర్థిక చేయూత



**చిట్యాల( ప్రజా జ్యోతి)జులై 05:** మండలంలోని తిరుమలాపూర్ గ్రామానికి చెందిన కంచర్ల పోషాలు ఇటీవల మృతి చెందారు. కాగా మృతుడి కుమారుడు కంచర్ల రాంబాబు 10వ తరగతి 2006 విద్యా సంవత్సరానికి చెందిన మిత్రులు బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపుతూ 23వేల నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో చింతల మహేందర్, మురహరి భానుచందర్, ఉయ్యాల రమేష్, కల్వచర్ల రాము, చిలుముల రాజేష్, ఎండి సాజిత్, గుండ తిరుపతి, గోపగాని ప్రవీణ్, కమ్మగాని బాలకృష్ణ, రాయిని శ్రీకాంత్, కంచర్ల నాగరాజు, కోడెల నరేష్ మిత్రబృందం పాల్గొన్నారు.

## నేడు యాంటీ రిబస్ టీకాలు

**చిట్యాల( ప్రజా జ్యోతి) జూలై 5:** జులోసిస్ డే సందర్భంగా మండల కేంద్రంలోని పశు వైద్యశాలలో ఉదయం 9 గంటలకు పెంపుడు కుక్క పిల్లలకు యాంటీ రిబస్ టీకాలు ఇవ్వడం జరుగుతుందని ప్రాంతీయ పశు వైద్యశాల అధికారి జి వెంకన్న తెలిపారు. కాగా పెంపుడు కుక్కపిల్లలను సకాలంలో పశు వైద్యశాలకు తీసుకువచ్చి ఆరోగ్య రక్షణను కల్పించుకోగలరని సూచించారు.




## మతసామరస్యానికి ప్రతీక మొహర్రం పర్వదినం

**బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు**

**శ్రీనివాస్ రెడ్డి**



**రాయపర్తి జూలై 5 ప్రజా జ్యోతి:** హిందూ ముస్లిం భాయ్ భాయ్ అని కుల మతాలకతీతంగా ప్రజలందరూ కలిసి చేసుకునే పర్వదినమే మొహర్రం పండుగ అని ఇది మత సామరస్యానికి ప్రతిక అని బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా నాయకులు, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారంరాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు మొహర్రం పండుగ ఉత్సవాలకు 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించినారు.వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రం శివారులోని కొత్త రాయపర్తిలోమొహర్రం పండుగ ఉత్సవాల నిర్వహణ సందర్భంగా స్థానిక ఉత్సవ కమిటీ వినతి మేరకు ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందించిన ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులపరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయంను వారి కమిటీ సభ్యులకు అందించిన మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్ గౌడ్, మండల పార్టీ నాయకులు బందెల బాలరాజ్, ఎలమంచ శ్రీనివాస్ రెడ్డి, కర్ర రవీందర్ రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, రాయపర్తి గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్రబోయిన సుధాకర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్ ఫౌండేషన్ ప్రతినిధులు గజావెల్లి ప్రసాద్, ఎండీ యూసఫ్, మండల పార్టీ ముఖ్య నాయకులు పెద్దగోళ్ళ రాజు, పిరని వెంకన్న సంకినేని ఎల్లస్వామి, పోగుల కొండ వేణు చందు సతీష్, ఉబ్బని సింహాద్రి, కాశ్రబోయిన కుమార్, బల్లెం యాదగిరి,కుంట రాంబాబు, పెద్దగోని ప్రసాద్, ఉబ్బని మధు, మైస వెంకటేశం, గారే బాబు చందు లక్ష్మన్,ఎండీ యకూబ్, గారే నరేష్ ,గారే ప్రశాంత్, పిరని రాజు, బొమ్మర రాజాలు తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ సర్వేక్షన్‌తో గ్రామాలలో పారిశుద్ధ్యం పెంపొందుతుంది

**ఎంపీడీవో జి కిషన్**

**కాట్రపెల్లి, రాగన్న గూడెం, ఉకల్లు, గ్రామాలలో కేంద్ర బృందాల పర్యటన**

**అంగన్వాడి, ప్రభుత్వ పాఠశాలలు, గ్రామపంచాయతీల లో పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కేంద్ర బృందాలు**



**రాయపర్తి జూలై 5 ప్రజాజ్యోతి:** స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమంతో గ్రామాలు పారిశుధ్య రహిత గ్రామాలుగా పరిడవిల్లుతాయని ఎంపీడీవో కిషన్ అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2025 లో భాగంగా శనివారం రాయపర్తి మండలంలోని కాట్రపల్లి, ఊకల్ రాగన్న గూడెం గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం చే ఏర్పాటు చేయబడిన నోడల్ ఏజెన్సీ ద్వారా వారి యొక్క ప్రతినిధులు అంగన్వాడి పాఠశాల ,ప్రభుత్వ పాఠశాల, గ్రామపంచాయతీ మరియు వ్యక్తిగత నివాస గృహాలను పరిశీలించినారు. అట్టి నివేదికను ఆన్లైన్లో కేంద్ర ప్రభుత్వానికి సమర్పించినారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చిన ఏజెన్సీ ప్రతినిధులు కే.యాకలక్ష్మి, పీ.ఉమా, మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్ మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పంచాయతీ స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, కార్యదర్శు లు మహేందర్, రాజేందర్, శ్రీనివాస్ అంబేద్కర్, రాజు, సుమలత, తిరుపతి, పూర్ణచందర్ సోమరాజు మరియు అంగన్వాడి కార్యకర్తలు ఆశా కార్యకర్తలు వి వో ఏలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# చుక్క రమేష్ ది ముమ్మాటికి ప్రభుత్వ హత్యే

**- బిఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ**



**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా గోవిందరావు పేట మండలం చల్వాయి గ్రామానికి చెందిన చుక్క రమేష్ ది ప్రభుత్వ హత్యేనని బహుజన సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు కాడపాక రాజశేఖర్ వర్మ విమర్శించారు.ఈమేరకు శనివారం ములుగు జిల్లా కేంద్రంలో బీఎస్పీ సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ములుగు జిల్లా గోవిందరావుపేట మండలం చల్వాయి సమాచారం గ్రూపులో గత 2 నెలల నుండి ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు రాలేదని అడుగగా కొంత మంది కాంగ్రెస్ నాయకులు ఫోన్ చేసి భయపెట్టడం,వేధించడం ద్వారానే మనస్తాపంతో మరణించాడు.ఉదయాన్నే అతడు చనిపోయిన సమాచారాన్ని పోలీసులు తెలుసుకొని ఎంక్వైరీ చేయగా కాంగ్రెస్ బడా నాయకులు అధికార దాహంలో ఉండి సామాన్య ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. అలాగే అప్రకటిత ఎమర్జెన్సీ ప్రకటించడం విడ్డూరమని అన్నారు.కాంగ్రెస్ తో పాటు బిఆర్ఎస్,బిజెపి పార్టీలు కూడా రమేష్ చావుకు కారణమని మండిపడ్డారు.ఇన్నిరోజులు మాట్లాడని పార్టీలు రమేష్ మరణించాక వారి రాజకీయ లబ్ధికోసం మాట్లాడుతున్నారని విమర్శించారు.బిఆర్ఎస్,బిజెపి పార్టీలకు నిజంగా ప్రజలపై ప్రేమ ఉంటే అర్హులకు ఇండ్లు రాలేదని ఎందుకు ఉద్యమాలు చేయలేదో సమాధానం చెప్పాలన్నారు.అప్పుడే పేదల గురించి మాట్లాడితే ఈరోజు రమేష్ చనిపోయే వాడు కాదని అన్నారు. రమేష్ మృతికి బిఆర్ఎస్, బిజెపి కూడా కారణమేనని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాత్రమే ఇచ్చిందది,ఆత్మహత్య చేసుకున్న చుక్క రమేష్ కుటుంబానికి రూ.10 లక్షల రూపాయల ఆర్థికసాయం అందజేసి ఆ కుటుంబానికి పక్కా ఇల్లు కట్టించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.లేని యెడల ఈనెల 7న చేసే కార్యక్రమాన్ని అడ్డుకొని తీవ్రఆందోళన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు. అసలైన నిరుపేదలను గుర్తించి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా ఇంచార్జి మైస సతీశ్,జిల్లా ఉపాధ్యక్షుడు యాసం సిద్దార్థ పూలే,జిల్లాకార్యదర్శి కలువల నరేష్,పుల్యాల కృష్ణ,బహుజన కళాకారుడు పోరిక శ్యామల్ నాయక్, జిల్లానాయకులు సమ్మయ్య, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# దశదినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ సిరికొండ




**టేకుమట్ల జులై 05 ప్రజాజ్యోతి న్యూస్:** టేకుమట్ల మండలంలోని ఏంపేడు గ్రామంలో బిఆర్ఎస్ సినియర్ నాయకులు మాజీ సర్పంచ్ కొలిపాక రాజయ్య తండ్రి కొలిపాక దాసు,అలాగే మాజీ వైస్ ఎంపీపీ సట్ల కొమురయ్య తల్లి అమృతమ్మ ఇటీవల మరణించిన్నారు.శనివారం వారి దశదిన కర్మ కార్యక్రమం లో పాల్గొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనా చారి.అనంతరం రాఘవపూర్ గ్రామానికి చెందిన అక్షిత్ ఆసుపత్రిలో చికిత్స పొంది ఇంటికి రాగ వారి ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. వారి వెంట బిఆర్ఎస్ మండల కార్మికశాఖ అధ్యక్షుడు నేరెళ్ల రామకృష్ణగౌడ్,ఆది రఘు,మాజీ సర్పంచ్ లు తోడేటి రవీందర్,నేరెళ్ల చేరాలు,శ్రీనివాస్,పైడిపల్లిసతీష్,ఉద్దమారిమహేష్,సారయ్య,రాజిరెడ్డి,ఉమేందర్,ఉప సర్పంచ్ నవీన్,పాల శంకర్,ప్రభాకర్ రావు,గట్టు రవి,నిమ్మల స్వామి,చరణ్, లింగారెడ్డి,సమ్మయ్య, రజినీకాంత్,తదితరులు పాలుగోన్నారు.

# ప్రైవేటు పాఠశాలలకు వత్తాసు పలుకుతున్న డీఈఓ

**- ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూ.పీ.ఎస్.సి)**

**- విద్యాహక్కు చట్టం 2009 ని సైతం తుంగలో తొక్కుతున్న డిఇఓ**

**- వరంగల్ డీఈఓ జ్ఞానేశ్వర్ పై చర్యలు తీసుకోవాలి**


USPC WARANGAL DISTRICT

**వరంగల్ సిటీ, జూలై 5(ప్రజాజ్యోతి):** ప్రైవేటు పాఠశాలలకు వత్తాసు పలుకుతూ ప్రభుత్వ పాఠశాల వ్యవస్థను నష్టపరిచే విధంగా ప్రవర్తిస్తున్న వరంగల్ డీఈవో జ్ఞానేశ్వర్ పై చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ బాధ్యులు శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచడానికి బడిబాట కార్యక్రమం చేపట్టడం జరిగింది. బడిబాటలో భాగంగా వరంగల్ జిల్లాలో ప్రైవేటు పాఠశాలల నుండి కూడా కొంతమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరినారు. విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 8వ తరగతి వరకు బదిలీ సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా నేరుగా ప్రవేశం పొందవచ్చు, టీసి లేదని అడ్మిషన్ ను నిరాకరించరాదు. చేరిన విద్యార్థిని పాత పాఠశాల నుండి, కొత్తగా చేరిన పాఠశాల యుడైస్లోకి మార్చవలసిన బాధ్యత మండల విద్యాశాఖ అధికారుల అనుమతితో ఎమ్ ఐ ఎస్ లు చేస్తారు. వరంగల్ జిల్లా ప్రైవేట్ పాఠశాలల యాజమాన్య సంఘం వినతికి వెంటనే స్పందించిన డిఈఒ ప్రైవేటు పాఠశాలల నుండి ప్రభుత్వ పాఠశాలలో చేరిన విద్యార్థుల సమాచారాన్ని ఎంఈఒ ల నుండి కోరడమే కాకుండా ప్రత్యేకంగా జిల్లాలోని హెడ్మాస్టర్లతో జూమ్ సమావేశాన్ని ఏర్పాటు చేసి టి.సి లేకుండా అడ్మిషన్స్ తీసుకోకూడదని, వారికి పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫార్మ్ ఇవ్వకూడదని మరియు మధ్యాహ్న భోజనం పెట్టరాదని ఆదేశించడం జరిగినది. ఈ సమావేశంలో విద్యా హక్కు చట్టం ప్రకారం ఎనిమిదో తరగతి వరకు టి.సి అవసరం లేదని ప్రశ్నించిన ఉపాధ్యాయులను బెదిరించడమే కాకుండా, ప్రైవేట్ పాఠశాలలు కూడా బతకాలి కదా అని దబాయించారు. విద్యాహక్కు చట్టాన్ని అమలుపరిచి, ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాల్సిన డిఈవో, ప్రభుత్వ పాఠశాలలు నిర్వీర్యం అయ్యే విధంగా వ్యవహరిస్తూ, ప్రైవేట్ పాఠశాలలకు కొమ్ముకాయడాన్ని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ వరంగల్ జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తున్నది. అతనిపై చర్యలు తీసుకోవాల్సిందిగా టీ ఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు తాటికాయల కుమార్, టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఊటుకూరి అశోక్, డి టి ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల గోవిందరావు, యుటిఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి సి సుజన్ ప్రసాద్ రావు, టి పి టి ఎఫ్ జిల్లాప్రధాన కార్యదర్శి ఈ వీరస్వామి, డి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు కె. యాకయ్య మొదలగు వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# బయ్యారంలో శ్రీ మహాలక్ష్మి సూపర్ మార్కెట్ ను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి

**-గౌని ఐలయ్య.**



**బయ్యారం,జులై 5. ప్రజా జ్యోతి:**మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్ నందు శ్రీ మహాలక్ష్మి సూపర్ మారెట్ను శనివారం సిపిఐ ఎంఎల్ పార్టీ మాజీ జడ్పీటీసీ గౌని ఐలయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు బయ్యారంలో సూపర్ మార్కెట్ను ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు.ఈ సూపర్ మార్కెట్ లో వినియోగదారులకు నాణ్యమైన సేవాలాందించాలనీ అన్నారు.ఈ అవకాశాన్ని కస్టమర్లు వినియోగించుకోవాలని రారు.సూపర్మార్కెట్ప్రో(ప్రొయిటర్పర్నెసందీప్రెడ్డిమాట్లాడుతుక స్టమర్లకునాణ్యమైనసేవలందిస్తామన్నారు.ఈకార్యక్రమంలోతిరువ ఎలచంద్రరెడ్డి,దేవిరెడ్డి,సొసైటీ డైరెక్టర్ తిరుమల ప్రభాకర్ రెడ్డి,శైలజ,సంకపల్లి నర్సిరెడ్డి,నంబూరి మధు,డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,వేంయాకుబ్రెడ్డి,నరేందర్,అనిల్,బ్రహ్మచారి,యాకయ్య,తది తరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

**-పలువురి కుటుంబాలకు 50 కేజీల బియ్యం నూనె పంపిణీ**




**రాయపర్తి జూలై5 ప్రజా జ్యోతి:** రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు శనివారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం గన్నరం గ్రామంలో బీ ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బరిగేల నాగరాజు తల్లి లక్ష్మి ఇటీవల మరణించగా వారి కుటుంబానికిమరియు ఈరెల్లి బాబు కుమారుడు ఇటీవల మరణించగా, కుటుంబాలను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 50 కేజీల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డి.ఈ సహాయమును వారి కుటుంబ సభ్యులకు అందించిన బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఊళ్లేంగాల సుధాకర్,తాజా మాజీ సర్పంచ్ కుక్కల భాస్కర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ వెంకటాచారి, మాజీ సర్పంచ్ బెల్లి పెద్దాపురం పార్టీ ముఖ్య నాయకులు రాజీడీ గజేందర్ రెడ్డి, సాంబ శివ,తదితరులు పాల్గొన్నారు.

## కుడా వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్

**- శుభాకాంక్షలు తెలిపిన కుడా అధికారులు, సిబ్బంది**



**వరంగల్ సిటీ, జూలై 5(ప్రజాజ్యోతి):**కాకతీయ పట్టణ అభివృద్ధి సంస్థ (కుడా) వైస్ చైర్మన్ గా చాహత్ బాజ్ పాయ్ శనివారం హన్మకొండ లోని కుడా కార్యాలయంలో పదవి బాధ్యతలు చేపట్టారు. బల్దియా కమిషనర్ గా కొనసాగుతున్న చాహత్ బాజ్ పాయ్ ను కుడా వైస్ చైర్మెన్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన తరుణంలో పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా కుడా అధికారులు, సిబ్బంది వైస్ చైర్మెన్ కు పుష్పగుచ్ఛాలు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## సీఎం సహాయనిధి తో పేద ప్రజలకు ఆర్థిక భరోస



**చిట్యాల( ప్రజా జ్యోతి ) జులై 5:** సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజలకు ఆర్థిక భరోసా కలుగుతుందని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.శనివారం మండలకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో వివిధ మండలాలలోని గ్రామాలకు చెందిన 191 మంది లబ్ధిదారులకు రూ.61,10,500/- సీఎం సహాయనిది చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.ఈ సందర్భంగా వేరువేరుగా నిర్వహించిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. పేద ప్రజలను ఆర్థికంగా ఆదుకునేందుకు ప్రజా ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందని ఎమ్మెల్యే అన్నారు. సీఎం సహాయనిధి ద్వారా పేద ప్రజల ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని అన్నారు. బాధితులకు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను తప్పక సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమాల్లో పలువురు ప్రజా ప్రతినిధులు, అధికారులు, మండల కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుని కలిసిన యాప సీతయ్య,తుమ్మల శ్రీనివాస్ రావు



**బయ్యారం,జులై 5. ప్రజా జ్యోతి:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైనటువంటి మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రారావును రాష్ట్ర నాయకులు మహబూబాబాద్ జిల్లా ఇంచార్జ్ యాప సీతయ్య, బయ్యారం మండల కార్యదర్శి తుమ్మల శ్రీనివాస్ రావు శనివారం హైదరాబాద్ లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా రామచంద్రరావుకు పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలియజేశారు.అనంతరం వారు మాట్లాడుతు పార్టీ కోసం పనిచేసిన రామచందర్ రావు సేవలను పార్టీ గుర్తించి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్ని చేయడం సంతోషకరమైన విషయమన్నారు.రామచంద్రరావు నియామకంతో పార్టీ కార్యకర్తల్లో మరింత ఉత్తేజం కలిగిందన్నారు.రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతం కోసం తెలంగాణ రాష్ట్రంలో అధికారమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని యాప సీతయ్య,తుమ్మల శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# మొహర్రం పర్వదిన వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించిన టిపిసిసి మాజీ కార్యదర్శి**

**రాయపర్తి జులై 5 ప్రజా జ్యోతి:**
పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ,ఝాన్సీ రెడ్డి, టిపిసిసి స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం మత సామరస్యానికి ప్రతీక అయిన మొహరం పండుగ సందర్భంగా కాట్రపల్లి గ్రామంలో మొహరం వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు .రాయపర్తి మండలం, కాట్రపల్లి గ్రామంలోమత సామరస్యానికి ప్రతికైనా మొహరం పర్వదిన వేడుకలు ఘనంగా జరుగగా స్థానిక ముస్లిం సోదరులతో కలిసి మండల పార్టీ అధ్యక్షుడు ఈథులకంటి రవీందర్ రెడ్డి,మాజీ టీపీసీసీ సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి పాల్గొని ప్రత్యేకపూజలుచేసి,మొహరంవేడుకలనునిర్వహించారు.అనంతరం ముస్లిం సోదరులకు 10,000 రూపాయల ఆర్థిక సహాయం అందించినమాజీ టీపిసిసి సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి.ముస్లిం సోదరులు మరియు గ్రామస్తులతో కలిసి డప్పు చప్పుల మధ్య భక్తిశ్రద్ధలతో పీర్ల సవర్ల ఊరేగింపులో పాల్గొని, అల్వాల చుట్టూ తిరిగారు,మొహరం పండుగ సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది.ఈ సందర్భంగా నాయకులు



మాట్లాడుతూముస్లిం సోదరులందరికీ మొహరం పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు,గ్రామస్తులతో కలిసి మొహరం పండుగ వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నామని, తెలంగాణ రాష్ట్రంలో మత సామరస్యానికి ప్రతీక మొహరం పండుగ అని తెలిపారు,ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మందపూరి మహేందర్,ఐ రేడ్డి ఎల్లా రేడ్డి మహమ్మద్ జలీల్, గంపావాలి,మేర యాకయ్య,వెంకన్న కాసిం, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బీఆరెస్ నాయకుడు నాగరాజు జన్మదిన వేడుకలు

**పర్వతగిరి,జూలై05(ప్రజాజ్యోతి):**



మండలంలోని ఏనుగల్లు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త తోట నాగరాజు జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ యూత్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేసి బాణాసంచా కాల్చి సంబరాలుజరుపుకున్నారు.ఈకార్యక్రమంలోయూత్‌నాయకులునల్లపురం జిత్,హరీష్,రవి,రాజేష్,గణేష్,అఖిల్,సాయి,తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో పొలంబాట కార్యక్రమం



**హసన్ పర్తి, జులై-05(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గంటూరుపల్లి గ్రామంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో శనివారం పొలం బాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హనుమకొండ జిల్లా డివిజనల్ ఇంజినీర్(టెక్నికల్,సేఫ్టీ ఆఫీసర్) ఏ విజేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా విజేందర్ రెడ్డి మాట్లాడుతూ రైతులు విద్యుత్ ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ముఖ్యంగా వర్షా కాలంలో స్టార్టర్లు, ట్రాన్స్ఫార్మర్ ల దగ్గర జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అలాగే లూజ్ లైన్స్, వంగిన పోల్స్ సిబ్బంది సరి చేస్తుంటే తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వోల్ట్ అలెర్ట్ మీటర్, ఎర్తింగ్ వాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి ఏడిఇ అశోక్,ఏఇ శిరీష్ కుమార్,రైతులు,సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

**- ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా, దయాకర్ రావు**

**పర్వతగిరి, జులై 05 (ప్రజాజ్యోతి) :**
మండల కేంద్రంలో శనివారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు నివాసంలో బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉషా దయాకర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూసర్వేలన్నీ మన వైపే ఉన్నాయి.ఈసారి పక్కా 100 ఎమ్మెల్యే సీట్లు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్,ఎంపీటీసీ 01,ఎంపీటీసీ 02 లలో బీఆర్ఎస్ పార్టీ గెలుపునకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.గ్రామ గ్రామానా గులాబీ జెండా ఎగరవేయాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని, ఈ మోసపూరిత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చుకోలేక మొత్తం ఫెయిల్ అయిందని ఆరోపించారు.కెసిఆర్ చేసిన అభివృద్ధిని ప్రజల వద్దకి తీసుకెళ్లి వారికీ నిజాలు తెలియజేసే బాధ్యత ప్రతీ ఒక్కరు తీసుకోవాలని సూచించారు.కష్టపడే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందన్నారు.రైతులకు సాగునీరు అందించి వారి కుటుంబాల్లో సంతోషాన్ని నింపింది కేసీఆర్ అయితే, కనీసం రైతులకు సాగునీరు అందియ్యక వారి కళ్ళల్లో కన్నీటిని నిలిపింది ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని దుయ్యి పట్టారు.నాట్లకి నాట్లకి మధ్యన రైతు బంధు వేసింది కేసిఆర్ అయితే, ఓట్లకి ఓట్లకి మధ్యన రైతు భరోసా వేసింది ఈ కపట కాంగ్రెస్ ప్రభుత్వమని



ఆరోపించారు.మధ్యలో 2 సార్లు రైతుభరోసా ఎగగొట్టారు.ఈ విషయాలు ప్రజలకి అర్థం అయ్యేలా చేయాలి అని ఈ సందర్భంగా క్యాడర్ కు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, మండల ఇంచార్జి జోరిక రమేష్,సొసైటీ చైర్మన్ మనోజ్ గౌడ్ మాజీ జడ్పీటీసీ పంతులు, స్థానిక మాజీ సర్పంచ్ సోమేశ్వర్ రావు, మాజీ ఎంపీటీసీ మాడుగుల రాజు, ఎంపీటీసీ ఇంచార్జ్ లు బుద్దె వెంకన్న,నేరెళ్ల రాజు,వీర్ల బిక్షపతి,మట్టపల్లి మాధవ రావు, మాజీ సర్పంచ్ లు చిన్నపాక శ్రీనివాస్, బానోత్ వెంకన్న, జూలపల్లి దేవేందర్ రావు,మేరుగు వెంకన్న, ఏకాంతం, బొట్ల భాస్కర్, బొట్ల కిష్టయ్య, నాగుల బాబు,చీదురు తిరుపతి,శశిరేఖ, అజయ్, హరీష్ నాయక్,రాజయ్య,సునీల్, రంజిత్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**హసన్ పర్తి, జులై-05(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం లో కాజీపేట దర్గాకు చెందిన యాకూబ్ పాషా (70) మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. కరీంనగర్ హనుమకొండ రహదారిపై రోడ్డు దాటుతున్న క్రమంలో వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొనగా యాకుబ్ పాషా అక్కడికక్కడే మృతి చెందాడు. కాకతీయ యూనివర్సిటీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ఎంజీఎం ఆసుపత్రి కి తరలించారు పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఉద్యమకారుల ఫోరం యూత్ మండల అధ్యక్షునిగా మంజుల నాగరాజు



**శాయంపేట జులై 5 ప్రజాజ్యోతి :**
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మండల యూత్ అధ్యక్షుడిగా మంజుల నాగరాజుని ఏకగ్రీవంగా నియమించినట్లు టి యు ఎఫ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పాడి శెట్టి గణేష్, మండల అధ్యక్షుడు ఇమ్మడి శెట్టి రవీందర్, టి యుఎఫ్ హనుమకొండ యూత్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముల శివ తెలిపారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించినటువంటి ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నందగిరి రజనీకాంత్ కి మరియు రాష్ట్ర జిల్లా మండల కమిటీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా టియుఎఫ్ జిల్లా అధ్యక్షుడు గణేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టోలో ఏదైతే ఉద్యమకారులకు స్థలం ఇల్లు పెన్షన్ ఇస్తామని ప్రకటించారో అవి నెరవేర్చే వరకు పోరాడుతూనే ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టి టియుఎఫ్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షుడు గిద్దమారి సురేష్ శాయంపేట టౌన్ అధ్యక్షుడు రంగు మహేందర్ యూత్ నాయకులు తట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తి 132/11కెవీ సబ్ స్టేషన్ కు 40 ఏడు కోట్ల 54 లక్షల 57 వేల రూపాయల నిధుల మంజూరు

**ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి మంత్రి పొన్నం ప్రభాకర్ కి**

**కృతజ్ఞతలు తెలిపిన తాజా మాజీ ఉపసర్పంచ్ తంగెళ్ల ప్రవీణ్ కుమార్**



**ఎల్కతుర్తి జులై 5 ( ప్రజా జ్యోతి):**
ఎల్కతుర్తి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ చొరవతో 132కేవీ సబ్‌స్టేషన్ మంజూరు చేయించడం జరిగింది.

**మొత్తం వ్యయం:**
?47,00,00,000 (నలభై ఏడు కోట్లు)
?54,00,000 (యాభై నాలుగు లక్షలు)
?57,000 (యాభై ఏడువేల రూపాయలు)
**మొత్తం కలిపి: 47,54,57,000/-**
(రూపాయలు నలభై ఏడు కోట్లు యాభై నాలుగు లక్షల యాభై ఏడు వేల రూపాయలు నిధులు మంజూరు)ప్రాజెక్ట్ ముఖ్యాంశాలు: 132%ఖం% సబ్‌స్టేషన్‌తో ఎల్కతుర్తి మండలంలోని విద్యుత్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చేయడమే ముఖ్య లక్ష్యం. ప్రజలు రైతులు వ్యవసాయ రంగానికి పారిశ్రామిక అభివృద్ధికి బలమైన మద్దతు లభిస్తుంది. భవిష్యత్ లో అధిక లోడ్‌కు తాళలేని పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ముందుగానే ప్రణాళిక సిద్ధం.భవిష్యత్తులో రైతులకు ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకే ముఖ్య లక్ష్యంహృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్న తెలంగాణ రైతాంగం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికితెలంగాణ రాష్ట్ర రవాణా శాఖ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జీలుగుల గ్రామానికి చెందిన తాజా మాజీ ఉపసర్పంచ్ తంగెళ్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.ఎల్కతుర్తి ప్రజల పట్ల చూపిన అభివృద్ధి పట్లమనఃపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నాం తెలంగాణ రైతాంగం ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు తౌటం నరేందర్, మాజీ సర్పంచ్ గూటం జోగి రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ముచ్చ బుచ్చిరెడ్డి, కుక్కల ఎర్రయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# బిఎల్‌ఓ,బిఎల్ఎస్‌లకు ఓటర్లపై అవగాహనకు ట్రైనింగ్ శిక్షణ

**- జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్**



**పాలకుర్తి జులై 05/ ప్రజా జ్యోతి /**
మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో భారత ఎలక్షన్ కమిషనర్, రాష్ట్ర ఎలక్షన్ కమిషనర్ ఆదేశాల మేరకు శనివారం బూత్ లెవెల్ అధికారులకు, సూపర్వైజర్ లకు మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్ పాల్గొని మాట్లడుతూ ఓటర్లకు బూత్ లెవెల్ అధికారి తన విధులు ఎలా వర్తించాలని ఓటర్లకు అవగాహన ఎలా కల్పించాలని తెలపడం జరిగినది. ప్రతిబిఎల్ఓ తమ విధిని సక్రమంగా నిర్వహించాలని, ఓటర్లకు అవగాన కల్పించాలని ఓటర్లకు అందుబాటులో ఉండి వారికీ వివరంగా తెలుపాలని సూచించారు. బిఎల్ఓ, బిఎల్ ఎస్ తమ విధులు సక్రమంగా నిర్వహించకుంటే వారిపై తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# హాస్పిటల్ సిబ్బందిపై కలెక్టర్ సీరియస్

**హాస్పిటల్ భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి**







**పరకాల, జులై 05, (ప్రజా జ్యోతి):**
హన్మకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శభరీష్ పరకాల ప్రభుత్వ ఏరియా హాస్పటల్ ను శనివారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని వైద్య సేవలు, సౌకర్యాలను పరిశీలించి, రోగులతో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో పేషెంట్స్, అటెండెట్స్ కు ఇస్తున్న ఆహార మెనూను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రిలోని వివిధ రకాల వైద్య పరికరాలను పరిశీలించారు. ఎక్సరే మిషన్ సరిగా పనిచేయడం లేదని వైద్య సిబ్బంది కలెక్టర్ కు తెలిపారు. ఈ విష యమై కలెక్టర్ మాట్లాడుతూ ప్రయివేటు కంపెనీ వద్ద రిపేర్ చేయించాలని, అందుకు సంబంధించిన మెయింటెనెన్స్ తదితర అంశాలపై పలు సూచనలు చేశారు. ఓపి సహా తదితర రికార్డ్స్ ఆన్లైన్ ప్రక్రియ ద్వారా నిర్వహిం చాలని వైద్య సిబ్బందికి సూచించారు. కొన్ని రికార్డ్స్ నిర్వహణ సరిగా లేకపోవడం పట్ల వైద్య సిబ్బందిపై కలెక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆస్పత్రికి సంబంధించిన పలు సమస్యలను సూపరింటెండెంట్ డాక్టర్ గౌతమ్ చౌహాన్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా.. పరిష్కారానికి కృషి చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.

**నూతన హాస్పిటల్ భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

నూతనంగా నిర్మిస్తున్న ఏరియా ఆస్పత్రి భవన నిర్మాణాన్ని సందర్శించి నిర్మాణ పనుల పురోగతిపై కాంట్రాక్టర్ ప్రేమ్, డిఇ రాజశేఖర్ లను అడిగి తెలుసుకున్నారు. భవన నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలంటూ కాంట్రాక్టర్, ఇంజనీరింగ్ అధికారులకు సూచిం చారు. రెండు మూడు నెలల్లో పనులు పూర్తి చేయాలంటూ అధికారు లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట పరకాల ఆర్డీఓ డాక్టర్ కే నారాయణ, తహశీల్దార్ తోట విజయ లక్ష్మి, ఎంపీడీఓ పెద్ది ఆంజనేయులు, మున్సిపల్ కమిషనర్ సుష్మ , ఏరియా ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ బాలకృష్ణ, వివిధ శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.



# ఖాళీ ప్లాట్లను శుభ్రపరచాలి ..

**మున్సిపల్ కమిషనర్ సుష్మ.**



**పరకాల, జులై 05, (ప్రజా జ్యోతి):**
పరకాల పురపాలక సంఘం పరిధిలో గల నివాస గృహాల మధ్యలో ఖాళీ ప్లాట్ల యజమానులు ఆ ప్లాట్లను మొరంతో నింపకుండా నిర్లక్ష్యంగా వదిలేయడం వల్ల కాళీ ప్లాట్లలో పిచ్చి మొక్కలు పెరిగి విష పూరితమైన క్రిమి కీటకాలు తిరుగుతాయని పట్టణ ప్రజల నుండి భారీ ఎత్తున ఫిర్యాదులు అందుతున్నాయని నివాసాల మధ్యలో ఉన్న ప్లాటు యజమానుదారులు మీ ప్లాట్ లను శుభ్రపరచాలని పరకాల మున్సిపల్ కమిషనర్ కే .సుష్మ కోరారు. లేనియెడల మున్సిపల్ 2019 చట్ట ప్రకారం శాఖ పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**హసన్ పర్తి, జులై-05(ప్రజాజ్యోతి):**
హసన్ పర్తి మండలం చింతగట్టు క్యాంపు తులసి బార్ సమీపంలో శనివారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదం లో కాజీపేట దర్గాకు చెందిన యాకూబ్ పాషా (70) మృతి చెందాడు. కరీంనగర్ హనుమకొండ రహదారిపై హనుమకొండ వైపు నుండి వేములవాడ వెళు తున్న సిరిసిల్ల ఆర్టీసీ డిపో కి చెందిన టి జి 23 జెడ్ 0017 నెంబరు గల బస్సు వేగంగా వచ్చి రోడ్డు దాటుతున్న యాకుబ్ పాషాను ఢీకొనగా అక్కడికక్కడే మృతి చెందాడు. కాకతీయ యూనివర్సిటీ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని ఎంజీఎం ఆసుపత్రి కి తరలించారు.

# డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్చార్జిగా కుక్క గంగా ప్రసాద్

**ఎన్టిపిసి,(ప్రజాజ్యోతి), జూలై 5:** రామగుండంకు చెందిన కుక్క గంగ ప్రసాద్ డాక్టర్ అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్చార్జిగా ఎంపికయ్యారు. శనివారం రామగుండం పట్టణంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి మాటూరి రత్నం హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అంబేద్కర్ సంఘాన్ని బలోపేతం చేయడం కోసం పర్యటించడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా నేడు రామగుండం రావడం జరిగిందని రామగుండం నియోజకవర్గంలో అంబేద్కర్ సంఘాన్ని విస్తరింపజేసి దళిత పీడిత వర్గాల కోసం కృషి చేస్తారని ఆశిస్తూ రామగుండం పట్టణానికి చెందిన కుక్క గంగా ప్రసాద్ ను తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం రామగుండం నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలను అప్పగించడం జరిగిందని తెలిపారు. అనంతరం కుక్క గంగా ప్రసాద్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో అంబేద్కర్ సంఘం నియోజకవర్గ ఇన్చార్జిగా బాధ్యతలను అప్పగించిన రాష్ట్ర కార్యదర్శి మాటూరు రత్నం కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని రామగుండం నియోజకవర్గంలోని అంతర్గాం , పాలకుర్తి మండలాలతో పాటు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అంబేద్కర్ సంఘాన్ని విస్తరింపజేసి సంఘాన్ని బలోపేతం చేయటకు నా వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరుముళ్ళ కనకపాల్ , ఈధునూరి సదానందం , రాజేశం , బుష్పాక గంగారామ్ తదితరులు పాల్గొన్నారు.